నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

మంగళవారం 2 జనవరి 2024
TUESDAY, JANUARY 2, 2024 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 8

# నూతనోత్సాహం

**కోటి ఆశలతో కొత్త ఏడాదికి స్వాగతం**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు**

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్న ప్రజలు
- ఆలయాలు, చర్చిలకు పోటెత్తిన భక్తులు
- కిటకిటలాడిన యాదగిరి గుట్ట దేవస్థానం

5లో..



యాదగిరిగుట్ట ఆలయ ఆవరణలో భక్తజనం

న్యూ ఇయర్ వేడుకలు సోమవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. 2024 సంవత్సరానికి ప్రజలు గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి కేక్ కటింగ్‌లు చేసి స్వీట్లు పంచుకున్నారు. పటాకులు పేల్చి కేరింతలతో హోరెత్తించారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా జనం సంబురాల్లో మునిగితేలారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఇంటి ముంగిళ్లను రంగవల్లులతో అలంకరించారు. తమ ఇష్ట దైవాలను దర్శించుకొని ఆశలు నెరవేరాలని, సంవత్సరం అంతా మంచి జరుగాలని కోరుకున్నారు. యాదగిరి గుట్ట ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

*– యాదాద్రి భువనగిరి, జనవరి 1 (నమస్తే తెలంగాణ)*



భూదాన్ పోచంపల్లిలో న్యూ ఇయర్ కేక్ కట్ చేస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు, సిబ్బంది

# లోక్‌సభ ఎన్నికలపై గురి

## మార్చిలోనే ఎన్నికలు ఉండొచ్చని అంచనా



మధ్య పేజీల్లో..

- ఎన్నికల సన్నద్ధంలో అధికార యంత్రాంగం
- సత్తా చాటేందుకు రాజకీయ పార్టీల కసరత్తు
- ఈ నెల 13, 16 తేదీల్లో బీఆర్‌ఎస్ సమావేశాలు
- కాంగ్రెస్, బీజేపీ నుంచి ఆశావహుల హడావుడి
- మొదలైన ఎన్నికల వాతావరణం

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపోటములపై చర్చ కొనసాగుతుండగానే లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలైంది. ఫిబ్రవరిలో షెడ్యూల్ విడుదలై మార్చిలోనే పోలింగ్ జరుగుతుందన్న వార్తల నేపథ్యంలో అందరి దృష్టి లోక్‌సభ ఎన్నికలపై పడింది. ఇప్పటికే అధికార యంత్రాంగం ఓటర్ల జాబితా సవరణపై దృష్టి సారించింది. ఇక రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల్లో సత్తా చాటేందుకు కసరత్తు మొదలుపెట్టాయి. ఈ నెల 3 నుంచి లోక్‌సభ స్థానాల వారీగా సమావేశాలకు బీఆర్‌ఎస్ షెడ్యూల్ ప్రకటించింది. ఈ మేరకు 13న భువనగిరి, 16న నల్లగొండ లోక్‌సభ స్థానాలపై పార్టీ అధినేత కేసీఆర్ సమీక్ష చేయనున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్, బీజేపీలు సైతం సన్నాహకాలను వేగవంతం చేశాయి. ఆయా పార్టీల నుంచి ఆశావహులు టికెట్ల వేటలో రంగంలోకి దిగారు. దాంతో రానున్న కొద్ది రోజుల్లోనే లోక్‌సభ ఎన్నికల హీట్ మొదలు కానున్నది.

*– నల్లగొండ ప్రతినిధి, జనవరి 1 (నమస్తే తెలంగాణ)*

# న్యూ ఇయర్ కిక్

- జిల్లాలో తెగ తాగిన మద్యం ప్రియులు
- మూడు రోజుల్లో రూ.15.35 కోట్ల మద్యం అమ్మకాలు
- డిసెంబర్ మొత్తం రూ. 111 కోట్ల లిక్కర్ సేల్
- ఇయర్ ఎండింగ్.. ఆపై వీకెండ్ కూడా కలిసి రావడంతోనే..



యాదాద్రి భువనగిరి, జనవరి 1 (నమస్తే తెలంగాణ) : న్యూ ఇయర్ సందర్భంగా జిల్లాలో మద్యం ఏరులై పారింది. రికార్డు స్థాయిలో మద్యం సేల్స్ జరిగాయి. డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో అమ్మకాలు జోరుగా కొనసాగాయి. మూడు రోజుల్లో మొత్తంగా రూ. 15.35 కోట్ల మద్యం అమ్ముడైంది. ఇందులో ఇండియన్ మేడ్ లిక్కర్ (ఐఎంఎల్)15,368 కేసులు, బీర్లు 18,371 కేసులు

మిగతా 5లో...

# ఏం కొనలేం.. తినలేం..



## ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

- ఇటీవల మార్కెట్‌లో భారీగా పెరిగిన రేట్లు
- కిలోపై రూ. 5 నుంచి రూ. 25 దాకా పెరుగుదల
- ఆకుకూరల ధరలు సైతం పైపైకి..
- తగ్గిన కూరగాయల దిగుబడే కారణం
- మళ్లీ చికెన్ ధరలకు రెక్కలు

4లో..

కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఏ రకం కూరగాయలు కొనాలన్నా కొండెక్కి కూర్చున్నాయి. ఒక్కో దానిపై కిలోకు రూ. 5 నుంచి రూ.25కు పైగా పెరిగాయి. వంకాయ రూ.22 నుంచి రూ.44, గోకరకాయ రూ.36 నుంచి రూ.70కి చేరుకున్నాయి. ఆకు కూరల ధరలు సైతం అదే స్థాయిలో పెరిగాయి. రూ.20కి నాలుగు కట్టలు కూడా రావడం లేదు. కొన్ని రోజులుగా పెరుగుతున్న రేట్లను చూసి సామాన్య ప్రజలు జంకుతున్నారు. గత నెలలో భారీగా తగ్గిన చికెన్ రేట్లు సైతం మళ్లీ పుంజుకున్నాయి. ప్రస్తుతం కిలో స్కిన్‌లెస్ రూ.190 నుంచి రూ. 200 అమ్ముతున్నారు. కోడి గుడ్డు సైతం రూ. 6.50 నుంచి రూ.7కు పెరిగింది. వర్షాభావ పరిస్థితుల్లో పంటల సాగు తగ్గడం, ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి లేకపోవడమే ధరల పెరుగుదలకు కారణమని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

*– యాదాద్రి భువనగిరి, జనవరి 1 (నమస్తే తెలంగాణ)*



భువనగిరిలోని రైతు బజార్